బీసీ కమిషన్ సభ్యుడు కిశోర్‌కు సత్కారం

ముషీరాబాద్ నియోజక వర్గం బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు కల్వ నితీశ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు కిశోర్‌కుమార్‌ను కలిసి షాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాయి శ్రీకర్, రోహిత్‌రెడ్డి, గురు తదితరులు ఉన్నారు.

–కవాడిగూడ, అక్టోబర్ 27

29న సివిల్స్ కోచింగ్ కోసం స్కాలర్‌షిప్ టెస్ట్

చిక్కడపల్లి,అక్టోబర్ 27 : సివిల్స్ సర్వీసెస్ ప్రిపరేషన్ 2024, 25 కొరకు ఉచిత శిక్షణ కోసం స్కాలర్‌షిప్ టెస్ట్, అవగాహన సదస్సును శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అకాడమీ ఎండీ. శరత్‌చంద్ర తెలిపారు. ఈ టెస్టులో ఉత్తీర్ణులైన వారికి ఉచిత సివిల్స్ సర్వీసెస్ శిక్షణతో పాటు ఫీజులో రాయితీ ఇస్తామని తెలిపారు. 29న అశోక్‌నగర్‌లో సిగ్నల్స్ వద్ద నున్న అకాడమీలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం 12 గంటలకు సివిల్స్ ర్యాంకర్ చేత ఉచిత అవగాహన సదస్సును నిర్వహిస్తామని ఆయన చెప్పారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మంత్రి తలసాని గెలుపు ఖాయం

బేగంపేట్ మాతాజీనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మహేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు

బేగంపేట్ అక్టోబర్ 27: సనత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అత్యంత మెజార్టీతో గెలుస్తాడని బేగంపేట్ కార్పొరేటర్ టి. మహేశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం బేగంపేట్‌లోని మాతాజీనగర్‌లో ఆమె స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రచారంలో ఓటర్ల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రజలను చైతన్య వంతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అవగాహన

సికింద్రాబాద్, అక్టోబర్ 27: సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన పీఓ, ఏపీఓలకు శిక్షణ తరగతులను శుక్రవారం జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. దీనికి సంబంధించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వారికి అవగాహన కల్పించారు. నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల్లో పాల్గొననున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. పీఓ,ఏపీఓలు చేయాల్సిన పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కల్పించారు. అదే విధంగా ఈవీఎం, వీవీప్యాట్స్ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి సీలింగ్,బ్యాటరీల ఏర్పాటు లాంటి ఎన్నో రకాల అనుమానాలను నివృత్తి చేశారు. నియోజకవర్గంలో 12మంది మాస్టర్ ట్రైనర్లతో పీఓ, ఏపీఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కులకర్ణి,ఏఆర్ఓ హేమలత,పాండునాయక్, ఎలక్షన్ సెక్షన్ ఇన్‌చార్జి కే భుజేందర్‌బాబు, సూపరిండెండెంట్ రిటర్నింగ్ శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కోట్లాది రూపాయలతో నియోజకవర్గం అభివృద్ధి

● ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

భోలక్‌పూర్‌లో ముస్లింలను కలిసి ఓట్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి/ కవాడిగూడ, అక్టోబర్ 27 : ముషీరాబాద్ నియోజరవర్గంలో ఎడ్కడ చూసినా సమస్యలతో మురికి కూపంగా ఉండేదానిని సుందరంగా తీర్చి దిద్దానని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతూ గతంలో ఎవ్వరూ చేయని విధంగా నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కరించామని తెలిపారు. నియోజవర్గంలో పెద్ద ఎత్తున్న వీడీసీ రోడ్డులు, నూతన మంచినీటి, డ్రైనేజీ పైప్‌లైన్ వేయించడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేశామని తెలిపారు. ప్రజలు తనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లో ప్రచారం చేసి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ముఠా గోపాల్ గెలుపుకు ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, పార్టీ నాయకులు ముఠా నరేశ్, శ్రీధర్‌రెడ్డి, సాయి చాణిక్యరెడ్డి, రవి శంకర్ గుప్తా, ఎస్టీ ప్రేమ్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యరి ముఠా గోపాల్

ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట..

ముస్లింల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం భోలక్‌పూర్‌లోని బిలాల్ మసీదు వద్ద ముస్లింలను కలిసి ఆయన బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముషీరాబాద్ నియోజక వర్గంలో ముస్లింల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రెండోసారి తనను అధిక సంఖ్యలో గెలిపించాలని ఆయన కోరారు. గత ఎన్నికల్లో భోలక్‌పూర్‌లో తనకు ఎంతో మెజారిటీ వచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేసి మరోసారి ముషీరాబాద్‌లో గులాబీ జెండాను ఎగుర వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షరీఫొద్దీన్, రహీం, మక్బూల్, వై. శ్రీనివాస్‌రావు, సభీల్‌అహ్మద్, హాజీపాషా, ఎల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి ఆలయం ఎదుట అన్నదానం..

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం భోలక్‌పూర్ డివిజన్ పరిధిలోని శ్రీ మహంకాళి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఒడి బియ్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముచ్చకుర్తి ప్రభాకర్, రెబ్బ రామారావు, ఆలయ కమిటీ చైర్మన్ ఎయిటెల్ రాజు, వంగల నర్సింగరావు, ఆర్. శ్రీనివాస్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి దేవాలయం ఎదుట అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

పార్టీ కార్యాలయంలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముఠా గోపాల్

PUBLIC NOTICE

It is here by informed that, under the instructions of my client **Mr.B.Lava Kumar** H.no.1-9-252/9/94/A2, admeasuring 105 Sq.Yds, with a built up area of 2550 Sq.Fts, (Ground Floor,First Floor and Second Floor) situated at Parsigutta, Zamistanpur, Hyderabad having purchased the same vide Registered Sale Deed bearing doc no. 3032 of 2011 dated 08.12.2011 from Mr.S.Laxman.

It is informed that my client,has lost/misplaced his original link title deed i.e.Sale Deed Doc.No.2999 of 1993 dated 30.08.1993 in favour of Mr.S.Laxman.

Hence, any person who has found the above mentioned Title deeds may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone; further if any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within 10 days from the date of publication of this notice with Relevant documents in support of their claim, As otherwise my client will proceed, treating no claims whatsoever in nature over the said property.

Sd/- **SRIRAM REGANI,** Advocate
Flat # 307, MNK Vittal Central Court,
New Bhoiguda, Secunderabad-500003
Cell: 9849781090
Email:K3r.advocate@gmail.com